Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com బుధవారం 16 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 202 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-



2

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి

ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు

సిటిజన్‌గ్లోబల్ కేపబిలిటీసెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు

హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):

గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. అమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి.

# విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి



- పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు
- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పా÷-టీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు.

2




## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం - రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు - వేధించే నాయకులు, అధికారులను వదలబోం - సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

స్త్రీ సమ్మిట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క



2

బేగంబజార్, కోఠి, బషీర్‌బాగ్, నాంపల్లి, అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో వర్షం

పలు ప్రాంతాల్లో జలమయమైన రహదారులు

రోడ్ల మీద నీరు నిలవడంతో వాహనదారుల ఇబ్బందులు

## హైదరా బాద్‌లో ఈదురు గాలులతో వడగండ్ల వాన

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బేగంబజార్, కోఠి, బషీర్‌బాగ్, నాంపల్లి, లక్డీకాపూల్, ట్యాంక్‌బండ్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ప్యాట్నీ, మారేడుపల్లి ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది.



- అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2

## భూముల అమ్మకంలో బిఆర్‌ఎస్‌తో పోటీ

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..

# సంపాదకీయం

## రష్యా బాటలోనే..

# ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించీ అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

మొదటి పేజీ తరువాయి

# తిప్పికొట్టండి

మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

**కామారెడ్డి,ఏప్రిల్15(తెలంగాణ వీణ):** ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు- తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 పై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫామ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

# భూముల అమ్మకంలో బిఆర్‌ఎస్‌తో పోటీ

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ)** : తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ-పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యా నించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదరాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరినీ కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

# స్వయం ఉపాధి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):** వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం లభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుకు ఫ్రీ రుణాలు ఇస్తున్నామని చెప్పారు. స్వయం సహాయక గ్రూపులకు రూ.20 వేల కోట్లకు పైగా లోన్లు ఇస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ తాజ్ డక్కన్ హోటల్ లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు భట్టీ-. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ- కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభించి డిప్యూటీ సీఎం.. మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒకవైపు స్త్రీలను దేవతలుగా చూస్తేనే మరోవైపు కంట్రోల్ చేయాలనే ప్రయత్నం తరతరాలుగా జరుగుతూనే ఉందని అన్నారు. హిందూ కోడ్ బిల్లుతోనే మహిళా సాధికారత ప్రారంభం అయ్యిందని, అంబేద్కర్ వల్లే మహిళలకు హక్కులు లభించాయని గుర్తు చేశారు. మహిళలకు వారతసత్వ హక్కులు లభించాయని తెలిపారు. తెలంగాణలో మహిళలకు ఫ్రీ బస్ స్కీం సక్సెస్ ఫుల్ గా నడుస్తోందని అన్నారు డిప్యూటీ- సీఎం. సోలార్ ఎ÷-లాంట్ నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించామని, దీంతో సోలర్ ఎ÷-లాంట్ నిర్వహణలో మహిళలకు భాగస్వామ్యం లభించిందని అన్నారు. ఇలాంటి స్త్రీ సమ్మిట్ లతో మహిళా సాధికారత సాధించవచ్చుని పిలుపునిచ్చారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# వ్యక్తి అదృశ్యం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 15 :**



ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . శామీర్ పేట్ మండలం ఉప్పరిపల్లి గ్రామానికి చెందిన ముద్దంగుల లక్ష్మీనారాయణ (45). ఫిబ్రవరి 14న నుండి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు ఎన్నిచోట్ల వెతికిన ఆచూకి తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఆ వ్యక్తి నల్లటి ప్యాంటు, నీలిరంగు షర్టు, 5.5 అడుగులు ఉంటాడని ఆచూకి తెలిసిన శామీర్ పేట్ పోలీస్ ను సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# కట్టమైసమ్మను దర్శించుకున్న ఏనుగు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 15 :**

భారతీయ జనతా పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి శామీర్పేట్ కట్ట మైసమ్మ అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు. అదేవిధంగా జిల్లా నాయకులు శామీర్ పేట్ గ్రామంలో దుండగుల మైసయ్య నివాసంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పండుగ కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పవన్ గౌడ్, బోయిన్ శివ, బీజేవైఎం అధ్యక్షుడు శరత్ కుమార్ , మైసయ్య పాల్గొన్నారు.



# ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ మెమెంటో..

**తెలంగాణ వీణ/తార్నాక:**

సోషల్ సర్వీస్ రెండో డాక్టరేట్ సర్టిఫికెట్ జర్మనీ యూనివర్సిటీ సమస్త చేయూతతో హైదరాబాద్ కొండాపూర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ 8 బెటాలియన్ కమ్మండెంట్ రామకృష్ణ సార్ చేతుల మీదుగా కోవిడ్-19 కరోనా నేపథ్యంలో నిత్యవసర సరుకులు మెడికల్ క్యాంపులు ఉచిత మాస్టర్స్ హెూమియో మందుల పంపిణీ సేవాలు వృద్ధులకు కంటి పరీక్షలు దుస్తులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు అనేక సేవలు చేసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ని ఈరోజు కాంమ్మండో రామకృష్ణ కొమ్ము అశోక్ యాదవ్ ని అభినందించి ఇంకా ముందు ముందు అనేక సామాజిక సేవలు చేసి పెద్ద స్థాయికి వెళ్లాలని డాక్టర్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో బుల్ బుల్ సితార ప్లేయర్ వరల్డ్ బుక్ ఆఫ్ అవార్డు గ్రహీత డాక్టర్ చుంచు గురువయ్య ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ మెమొంటో అందుకున్నారు.







# బిజెపి నాయకులు పత్తి భాషా శివ ఆధ్వర్యంలో
# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ






**తెలంగాణ వీణ, హైదరాబాద్..**

ఓంకార్ నగర్ కాలనీలో బీజేపీ ఎస్సీ మోర్చా పత్తి బాషా శివ ఆద్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన షెడ్యూల్ కులాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మారబోయిన రవి కుమార్ యాదవ్ సమక్షంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహాన్నీ ఆవిష్కరించారు. అనంతరం అతిథులు పూల మాలలు వేసి అంబేద్కర్ బహుజన బిడ్డల అభివృద్ధి కోసం చేసిన అవిశ్రాంతంగా చేసిన సంస్కరణలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి సందర్భంగా వారి విశిష్ట సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజయేందర్ సింగ్ రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యుడు బోయిని మహేష్ యాదవ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలివెముల మనోహర్,మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది మాణిక్ రావు, మియాపూర్ డివిజన్ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు కిష్టాపురం ప్రభాకర్ ,మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు పార్నంది నాగుల్ ,గుండె గణేష్ ముదిరాజ్ ,జాజి రావు, రాము , వరప్రసాద్ , జాజిరావు శ్రీనివాస్ , సురేష్ , శివరాజ్ , రత్నకుమార్ ,పవన్ యాదవ్, కుమారస్వామి, అభిరామ్, ప్రభాకర్, లతో పాటు ఓంకార్ నగర్ కాలనీ కి చెందిన బస్తీ వాసులు రామాంజనేయులు, అంజప్ప ,ఇషాకు బి.చోటారాం ,జి.సురేష్ కుమార్,జి.సంతోష్ కుమార్ ,బి.సురేష్ కుమార్ ,ఎం.ఎల్లప్ప,జి.రాజు ,జి.హనుమంతు, శేఖర్ దాసు,బేడ బుడగ జంగం జన సంఘం నాయకులుకప్పరి జంగయ్య , కోమారి కోటయ్య, సల్ల ఆంజనేయులు ,డొక్కా మొగిలయ్య , పస్తం సారయ్య , ఉబుది శివ, బుచ్చప్ప, ,కోమారియాదగిరి కళ్లెం బాబు ,కొండపల్లి సమ్మయ్య, పత్తి వెంకటేష్ ,కళ్లెం భాస్కర్, కళ్లెం యాదగిరి ,పత్తి రవి ,పత్తి మహేష్ ,కడమంచి భాస్కర్ ,వారణాసి అఖిల్ చల్లామచ్చ గిరి, చల్లా ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు బాబా సాహెబ్ అంబేద్కర్-పద్మారావు గౌడ్






**తెలంగాణ వీణ/తార్నాక:**

భారతదేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అదర్శప్రాయుడనీ మాజీ మంత్రి, మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం రాత్రి శాంతినగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకురాలు ముత్యాల గీతాదయాకర్, స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పద్మారావు గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. అణగారిన వర్గాల నుంచి అనేక రకాలైన వివక్షతను ఎదుర్కొని ఉన్నత విద్యతో ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్న అంబేద్కర్ ఆశయాలను నేటి యువత కొన సాగించాలనీ సూచించారు. రాజ్యంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు ఉపయోగించుకుని దళిత వర్గాలు వృద్దిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు రామేశ్వర్ గౌడ్, దళిత సంఘాల నాయకులు దరువు ఎల్లన్న, ఎం. ప్రబాకర్, అనసూయమ్మ, మణెమ్మ, గాయత్రి తదితరులున్నారు.

# సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్: ఏప్రిల్ 15 :**

**తెలంగాణ వీణ**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ వీణ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ లెనిన్ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారులు లక్ష్మమ్మ భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు..అనంతరం లబ్ధిదారుని ఇంట్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత



బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు.ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం.తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42% రిజర్వేషన్.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు బిజెపి, బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మన రాష్ట్రం సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి,శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్, సతీష్,లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, ఆనంద్, రవి చారి గార్లతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం...
హైదరాబాద్



# దళిత జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి కి రవీంద్రభారతిలో ఘన సన్మానం

**తెలంగాణ వీణ హైదరాబాద్.....**




దళితుల అభ్యున్నతి సంక్షేమం కోసం కృషి చేస్తున్న దళిత జన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ యాదగిరిని రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ చేస్తూ,అంబేద్కర్ ఆశయ సాధనలో దళిత సంఘాల్లో పనిచేస్తున్న, దళిత నాయకుల్ని గుర్తిస్తూ, వారు చేస్తున్న కృషికి, నిత్యం ప్రజలతో మమేకమవుతూ, ఘనంగా పెద్ద ఎత్తున కార్యక్రమాల నిర్వహణ ప్రజా సమస్యలపై పోరాటం అనేక ఉద్యమాలు చేస్తూ, నిత్యం ప్రజా శ్రేయస్సు కోరే, ఉద్యమ నాయకుల్ని గౌరవంగా సన్మానిస్తూ, వారికి అవార్డుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం జరిగిందని బొజ్జ యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఇటికే రాజు మాదిగ ని కార్య నిర్వహణ చైర్మన్ గా, చెరుకు రామచంద్రం ను వైస్ చైర్మన్ గా బాధ్యతలప్పగిస్తూ, ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవార్డుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని రంగాల్లో ఉద్యమాలు చేసి సమస్యలపై నిర్విరామంగా పోరాటం, చేసిన వారిని ఘనంగా సన్మానిస్తూ అవార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి కి ,అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానించి కార్యనిర్వాహకులు మేడి పాపయ్య చేతుల మీదుగా దళితరత్న అవార్డు ప్రధానం చేస్తూ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జ యాదగిరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఘనంగా అంబేద్కర్ ఉత్సవాల నిర్వహణ చేసి, అంబేద్కర్ వాదుల్ని ఉద్యమ నాయకుల్ని గుర్తించి ఈ విధంగా దళితరత్న అవార్డు ప్రధానం చేయడం. చాలా సంతోషంగా ఉందన్నారు.. ఈ అవార్డుతో రెట్టించిన ఉత్సాహంతో, అంకితభావంతో పని చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్, రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి గంగాధర్, రాష్ట్ర నాయకులు ఎదునూరి సంపత్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు పుల్లెల గోపీచంద్ అభినందనలు

**తెలంగాణవీణ , హైదరాబాద్ :**

క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి, భారత్ బ్యాట్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ మంగళవారం అభినందించారు. గచ్చిబౌలిలోని కొటక్ పుల్లెల గోపీచంద్ బ్యాట్మింటన్ అకాడమీలో గోవాలో జరిగిన నేషనల్ మాస్టర్స్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను బ్యాట్ జాయింట్ సెక్రెటరీ యు వి ఎన్ బాబు, బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ కానూరు వంశీధర్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. 35 ప్లస్ క్యాటగిరి ఎస్ అప్పారావు బ్రాంచ్ మెడల్ సాధించాడు. 35 ప్లస్ క్యాటగిరి ఉమెన్స్ డబుల్స్ లో ప్రభిను సిల్వర్ మరియు మిక్స్ డ్ డబుల్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. 55 ప్లస్ క్యాటగిరిలో మిక్స్ డబుల్స్ లో ఏం కమలాకర్ రావు బ్రాంజ్ మెడల్ సాధించాడు. 60 ప్లస్ కేటగిరి మెన్ డబుల్స్ లో ఏవీఎస్ మూర్తి గోల్డ్ మెడల్ 60 ప్లస్ సింగిల్స్ లో సిల్వర్, మిక్స్ డబుల్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. 75 ప్లస్ క్యాటగిరి సింగిల్స్ లో పి రాజలింగం బ్రాంచ్ మెడల్, మెన్స్ డబుల్స్ లో బ్రాంచ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ క్రీడా పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతొ పాటు పేరు ప్రఖ్యాతలు అందుతాయని తెలిపారు.



# ఇండియన్ లెజెండరీ లీడర్, ఓయూ అరుణ తార ,హైదరబాద్ చే గువేరా జార్జి రెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా జార్జిరెడ్డి స్మృతిలో సంస్మరణ కార్యక్రమాలు విజయవంతం

## జార్జిరెడ్డి పీడీఎస్ యు

**తెలంగాణ వీణ/ఓయూ:**

జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా జార్జి అమరత్వాన్ని స్మరిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో మరియు రాష్ట్ర వ్యాప్తంగా సంస్మరణ కార్యక్రమాలను విజయవంతం చేసిన జార్జి అభిమానులు, ప్రగతిశీల శ్రేణులు, జార్జి రెడ్డి పీడీఎస్ యు శ్రేణులు ,కార్యక్రమాల విజయవంతం కోసం సహకరించిన మేధావులకు, జర్నలిస్టులకు, ప్రజానికానికి అందరికీ జార్జి రెడ్డి పీడీఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు..ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ధన్యవాదాలు తెలిపిన జార్జిరెడ్డి పీడీఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ జార్జిరెడ్డి పీడీఎస్ యు రాష్ట్ర నేత దుర్గం సారయ్య (ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ %ఉ% కే యు స్కాలర్)జార్జి రెడ్డి స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, సమానత్వ సమాజ స్థాపనకు దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపిన జార్జిరెడ్డి పీడీఎస్ యు నేతలు ఈ ప్రెస్ మీట్ లో జార్జి రెడ్డి పీడీఎస్ యు ఓయూ ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, వైస్ ప్రెసిడెంట్ సతీష్,గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ గ్రేటర్ హైద్రాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి ఓయూ నాయకులు : నరేష్,క్రాంతి, బాలు,చిరంజీవి, అశోక్,భాను,వినయ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర

## చేగుంట కోఆర్డినేటర్ మల్లారెడ్డి

**తెలంగాణ వీణ /చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం పొలం పల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పొలంపల్లి గ్రామం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రటి మొజామిల్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ బాసరాజు, గ్రామ అధ్యక్షులు కర్ర స్వామి, ఉపాధ్యక్షులు కొండి మల్లేశం, మాజీ సర్పంచ్ చౌడం నాగమణి నర్సిములు, కొండి రాజు, యట నరేష్, కొండి లక్ష్మణ్, సురేష్, స్వామి, యాదగిరి, కే నర్సిములు, చిన్న స్వామి, కే శేఖర్, చిన్న వెంకట్, కిషన్, వెంకట్, ఎం నర్సిములు, దుర్గయ్య, కే రాములు, ఎల్లము, ఎం సత్యం, కళావతి, సులోచన, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 15 :**

తెలంగాణ గిరిజన సమాఖ్య మేడ్చల్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా ఇంచార్జీ తోటపల్లి శంకర్ అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి స్వరూప నాయక్, జిల్లా అధ్యక్షులు శ్యామల లత అధ్యక్షతన మహాసభ కరపత్రం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడుతూ గిరిజన హక్కుల కోసం గిరిజన అభివృద్ధి కోసం నిరంతరం తెలంగాణ గిరిజన సమాఖ్య అలుపెరుగని పోరాటం నిర్వహిస్తుందన్నారు. మేడ్చల్ జిల్లా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో గిరిజన సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. భవిష్యత్తు కర్తవ్యాలను నిర్మించుకునేందుకు 22వ తేదీన జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఉన్న గిరిజనులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాలు నిర్వహించే పోరాటాలకు మద్దతుగా ఉంటామని గిరిజనుల సమస్యలపై నిరంతరం గిరిజన సమాఖ్య పోరాడుతుందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాములు గౌడ్ అన్నారు. అంతరం గిరిజన సమాఖ్య మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గిరిజన సమాఖ్య మండల కన్వీనర్ గా దాసరి వేణు, కో కన్వీనర్ గా మూడావత్ రాజమణి, మండల కౌన్సిల్ సభ్యులుగా దాసరి రవి , దాసరిలక్ష్మీ , దాసరి అంజమ్మ , దాసరి మల్లమ్మ , దాసరి లత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# చేగుంట పోలీస్ స్టేషన్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు

**తెలంగాణ వీణ /చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేగుంట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై సిద్దిపేట్ జిల్లా తోగుట మండల్ తుక్కాపూర్ గ్రామంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఎంత డబ్బైనా ఇస్తాము ఎమ్మెల్యేలను కోనమని చెప్పారని మాట్లాడడం జరిగింది, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, పడగొట్టడానికి, కూల్చివేయడానికి ఆయన చేసిన వ్యాఖ్యలు, రాజ్య ద్రోహం కింద వస్తాయి, అత్తన్ని వెంటనే అరెస్ట్ చేయాలని, ఫిర్యాదు చేశారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల కోఆర్డినేటర్ జనగామ మల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూత్ ఉపాధ్యక్షులు సాయికుమార్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, బాలరెడ్డి,బాస రాజు, సబ్బని శ్రవణ్,




# ఎపిలో ప్రత్యేక ఉపాధ్యాయపోస్టుల భర్తీ

## 2,260 ప్రత్యేక టీచర్ పోస్టులకు ఉత్తర్వులు

**అమరావతి,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 2,260 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను సృష్టిస్తూ, ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడనుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 1136 ఎస్జీటీ- (స్పెషల్ గ్రేడ్ టీ-చర్) పోస్టులు ప్రాథమిక స్థాయిలో భర్తీ చేస్తారు. అలాగే, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను సెకండరీ స్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు విద్యను బోధించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ- ద్వారా ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేయబడనుంది. ఈ ప్రక్రియ ద్వారా, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నియామక ప్రక్రియలో అభ్యర్థుల విద్యా అర్హతలు, అనుభవం, ప్రత్యేక అవసరాలపై అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా అభివృద్ధికి ఎంతో కీలకం. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలను అర్థం చేసుకుని, వారికి అనుకూలమైన పాఠ్యక్రమాలను రూపొందిస్తారు. వారు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడంలో, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, సమాజంలో సమానంగా ఉండేందుకు గల అవసరమైన నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల విద్యా హక్కులను పునరుద్ధరించడానికి తీసుకున్న ఒక ముఖ్యమైన నిర్ణయంగా చెప్పవచ్చు. విద్యా రంగంలో సమానత్వాన్ని ప్రోత్సహించడం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం ద్వారా, ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమగ్రతను పెంచాలని ఆశిస్తోంది. ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకం, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి దోహదపడనుంది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉంటు-ంది. ఈ నిర్ణయం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలను అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తోంది.

తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా తెలుద్దాం..
జనరల్
NEWS
16 బుధవారం ఏప్రిల్ 2025

# కాంట్రాక్ట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేసేంతవరకు ఉద్యమం చేస్తాం..

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణలోని 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు ఓయూ పరిపాలన భవనం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేసేంతవరకు ఉద్యమం చేస్తామన్నారు ఏప్రిల్ 16వ తేదీన ఇంద్ర పార్క్ వద్ద 12 యూనివర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు మహా ధర్నా చేపడుతున్నామన్నారు ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు హాజరవుతారని తెలియజేశారు ఏప్రిల్ 19వ తేదీ నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించి అన్ని యూనివర్సిటిలో సంభవింప చేస్తామని అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ దశరథం, డాక్టర్ రమేశ్వర్ రావు, డాక్టర్ శ్రీధర్ లోదా, రేష్మారెడ్డి, డాక్టర్ మోడెమ్ రవి, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ తాలపల్లి వెంకటేష్, డాక్టర్ మహేందర్, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అశోక్, డాక్టర్ వాణి, డాక్టర్ హరీష్, డాక్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.







# భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత

## - మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ..





**తెలంగాణవీణ, కాప్రా**

హనుమాన్ చాలీసా పారాయణం లాంటి కార్యక్రమాల ద్వార ప్రజలలో భక్తిభావాన్ని పెంపోందించవచ్చని మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ ,జై జవాన్ కాలనీలో లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 108 సార్లు హనుమాన్ చాలీసా నిర్విఘ్న పారాయణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల మూలంగా యువతలో సన్మార్గాలు పెంపొందుతాయన్నారు. తద్వారా హింసను రూపుమాపగలుగుతామన్నారు. దీక్ష చేయడం మూలంగా ప్రతి ఒక్కరిలో పట్టుదల ,క్రమశిక్షణ , సహనము పెంపొందిస్తాయన్నారు. కామ ,క్రోధ, లోభ,మోహ, మద, మత్సరములనే గుణములను జయించగలుగుతామన్నారు. అదేవిధంగా ఐకమత్యాన్ని మరింత పెంపొందించగలుగుతామన్నారు. ప్రముఖ భజన మండలి గాయకురాలు సీతమ్మ బృందం చే నిర్విఘ్నంగా ఆలపించిన హనుమాన్ చాలీసా 108 సార్లు పారాయణ కార్యక్రమం అందరిని పరవశింపజేసింది. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ట్రస్ట్ చైర్మన్ కలకొండ బిక్షపతి, వడ్లోజు మన్మధ చారి, మహంకాళి నరసింహ చారి,ప్రొఫెసర్ డా..చంద్రయ్య, డాక్టర్ శ్రీనివాస్, సిటీ సివిల్ కోర్టు బార్ కౌన్సిల్ సెక్రెటరీ అజయ్, ప్రముఖ న్యాయవాది వడ్లోజు ఉమేష్ చారి,బిజెపి మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు మునిగంటి రాంప్రదీప్ చారి, మిట్టపల్లి విజయ్ గౌడ్, కలకొండ మధుసూదన్ చారి, వరికుప్పల నరసింహ, బోదాసు రవి, బోదాసు లక్ష్మీనారాయణ, విష్ణు సాయి ప్రసాద్, ఉల్లోజు శ్రీనివాస్ చారి, లక్ష్మీ టీవీ అధినేత సునీల్ల్ వర్మ, సునీల్ చారి, అంజి గౌడ్,నారాయణ, రామాచారి, గొట్టముక్కల నరసింహ చారి, రాజన్న రమేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు శుభవార్త

## తొలివిడతలో 12 మందికి చెక్కుల పంపిణీ




**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల కలను సాకారం చేసే దిశగా మరో అడుగు వేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం 12 మంది లబ్ధిదారులకు లాంఛనంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 20.19 కోట్లను 2,019 మంది లబ్ధిదారులకు విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదటి విడతలో 70,122 ఇళ్లను మంజూరు చేసిన ప్రభుత్వం, ఇందులో బేస్‌మెంట్ నిర్మాణం పూర్తి చేసుకున్న 2,019 మందికి ఈ నిధులను అందించింది. ఇప్పటివరకు 13,500 ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నాయి. ఈ పథకం ద్వారా పేదలకు సొంత ఇల్లు అనే కలను సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని తెలిపారు. బేస్‌మెంట్, గోడలు లేదా శ్లాబ్ నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు అధికారుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మీరే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే, డబ్బులు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినూత్న విధానం లబ్ధిదారులకు సమయం ఆదా చేయడమే కాక, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తుందని అంటున్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో కొన్ని మార్గదర్శకాలను కూడా మంత్రి వివరించారు. లబ్ధిదారులు కనీసం 400 చదరపు అడుగులు, గరిష్టంగా 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలి. ఇది లబ్ధిదారులకు సౌకర్యవంతమైన, సమర్థవంతమైన గృహాలను అందించడంలో సహాయపడుతుందని పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుకుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లక్షలాది కుటు-ంబాలకు సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారు పనిచేస్తోంది. ఈ పథకం రాష్ట్రంలో గృహ నిర్మాణ రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తుందని, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అంతా ఆశిస్తున్నారు

# అధికారం లేకపోవడంతో బిఆర్ఎస్ కుయుక్తులు

## ప్రభుత్వాన్ని కూల్చే దమ్ముందా చూపండి

## మాజీమంత్రి, సలహాదారు షబ్బీర్ వ్యాఖ్యలు

**కామారెడ్డి,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

రేవంత్ రెడ్డి సర్కార్‌ను కూల్చి వేస్తామంటూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మండిపడ్డారు. అధికారం లేకపోయే సరికి బిఆర్ఎస్ నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. కొత్త వ్ఆయఖ్యలపై మంగళవారం ఉదయం స్పందిస్తూ.. అధికార దాహంతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ బినామీ అని ఆరోపించారు. కేసీఆర్ మాటలనే కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో భూములను అక్రమంగా దోచుకుని.. వారి అనుయాయులకు కట్టబెట్టారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. అక్రమంగా దోచుకున్న భూములను తమ ప్రభుత్వం.. వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో అక్రమ సంపాదనతో లాభపడ్డ నేతలే తమ ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనాలని వారు చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల తాటాకు చప్పుళ్లకు తాము భయపడమని వారికి వార్నింగ్ ఇచ్చారు. తప్పు చేసిన వారికి సంకెళ్లు వేసి తీరుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంతమందిని కొంటారో కొనాలంటూ వారికి సవాల్ విసిరారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చి ఆ కుర్చీలో కూర్చోవాలని.. తండ్రీ, కొడుకులు పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఎవరూ కూల్చలేరంటూ షబ్బీర్ స్పష్టం చేశారు. దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామి కవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని చెప్పుకొచ్చారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తాము భరిస్తామంటున్నారని హాట్ కామెంట్స్ చేశారు.పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పిన ఆయన.. రాజకీయాల్లోకి వచ్చాక సిన్సియర్‌గా ఉంటే కుదరడం లేదని.. దురుసుగా ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తానని చెప్పారు.

# యూట్యూబ్ జర్నలిస్టుపై ఇసుక మాఫియా దాడి

**ముంబై,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

యూట్యూబ్ చానెల్ కోసం పని చేస్తున్న ఒక మహిళా జర్నలిస్ట్‌పై మహారాష్ట్ర సముద్ర తీర రత్నగిరి జిల్లాలో ఇసుక మాఫియా దాడి చేసినట్లు పోలీసులు మంగళవారం వెల్లడించారు. ఈ సంఘటన ఆదివారం జరిగిందని అధికారి ఒకరు తెలిపారు. స్వాతిహద్కర్‌గా గుర్తించిన బాధితురాలు చిప్లున్‌లో ఒక నదిలో అక్రమంగా ఇసుక తవ్వకం పని వీడియోల చిత్రీకరణకు వెళ్లినట్లు- ఆయన తెలియజేశారు. 'ఆ ప్రదేశఃలో ఇసుక మాఫియాసభ్యులు కొందరు ఆమెపై దాడి చేశారు. దానితో ఆమెను హుటాహుటిని ఒక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు' అని ఆయన చెప్పారు. స్వాతి హద్కర్ అంతకుముందు చిప్లున్ ప్రాంతంలో అక్రమ ఇసుక తవ్వకం వ్యవహారాల గురించి పలు వార్తా కథనాలు రాశారని ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులపై పోలీసులు చిప్లున్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేశారు. దర్యాప్తు సాగుతోంది. 2023 ఫిబ్రవరిలో 'మహానగరి -టైమ్స్' జర్నలిస్ట్ శశికాంత్ వారిషె (48) రత్నగిరి జిల్లా రాజాపూర్‌లో ఒక భూమి డీలర్ నడిపిన ఒక ఎస్‌యువి కిందపడి మరణించారు. ఆయన నిందితునిపై వ్యాసం రాశారని, దానితో నిందితుడు ఆగ్రహించాడని పోలీసులు తెలిపారు.

# దుబాయ్‌లో హత్యకు గురైన ఇద్దరు

## ఫోన్ చేసి కుటుంబాలకు బండి పరామర్శ

## మృతదేహాలను రప్పించేందుకు కృషి

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

పాకిస్తానీ చేతిలో దుబాయిలో దారుణంగా హత్యకు గురైన ప్రేమ్ సాగర్ కుటుంబ సభ్యులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ప్రేమ్ సాగర్ తోపాటు హత్యకు గురైన నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ మృత దేహాలను వీలైనంత తొందరగా స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతోపాటు మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు కేంద్ర మంత్రి ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే విదేశీ వ్యవహారాల మంత్రి కార్యాలయంతో మాట్లాడారు. వెంటనే దుబాయిలో హత్యకు గురైన ప్రేమ్ సాగర్, శ్రీనివాస్ మృత దేహాలను స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులు సైతం దుబాయి అధికారులతో మాట్లాడారు. వీలైనంత తొందరలో ఆయా మృత దేహాలను స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని హోంమంత్రిత్వ శాఖ అధికారులను ఆదేశించారు.

# నేటినుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేర నున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశ మవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

# విశాఖ టూ అమరావతి..వయా హైదరాబాద్

## చుట్టూ తిరిగి రావాల్సిన దుస్థితిపై గంటా పోస్ట్

**విశాఖపట్టణం,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

విశాఖ నుంచి అమరావతికి చేరాలంటే హైదరాబాద్ చుట్టూ తిరిగి వెళ్లాల్సి రావడం బాధాకరమని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు తనకు స్వయంగా ఎదురైన అనుభవాన్ని ఆయన 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. 'ఉదయం 8గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన తాను విమానంలో హైదరాబాద్ విమానాశ్రయానికి చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరంలో దిగేసరికి మధ్యాహ్నం ఒంటిగంట అయ్యింది. సీఎం చంద్రబాబు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయల్దేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు సైతం నాలాగే హైదరాబాద్ మీదుగా విజయవాడకు చేరుకున్నారు. విశాఖ-విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

# పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు

## పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు - మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం

**న్యూఢిల్లీ,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండ టంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చ దనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికే స్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతు న్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరి సరాలను పరిశుభ్రంగా ఉంచు కోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నద అలవాటు కావాలి. మొక్కలను పెంచడం మన బాధ్యత కావాలి.

# అటకెక్కిన మొక్కల పెంపకం

## ఎక్కడా కానరాని నర్సరీల హడావిడి

## సామాజిక అడవుల బాధ్యతను విస్మరించిన మంత్రి

**నిజామాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

తెలంగాణలో చేపట్టిన హరితహారం మంచి ఫలితాలు ఇచ్చింది. అయితే అందులో మంచిచెడులను విశ్లేషించి ముందుకు సాగాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా ఎక్కడా ఆ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. మొక్కలను నాటాలని సోషల్ ఫారెస్ట్, ఈజీఎస్ శాఖల అధికారులు దృఢనిశ్చయంతో గతంలో పనిచేశారు. కోతులు వాపస్ పోవాలన్న కెసిఆర్ నినాదాం కూడా బాఆనే పనిచేసింది. కానీ ఇప్పుడు అలా జరగడం లేదు. మానవజాతి మనుడగకు చెట్లు సజీవసాక్ష్యం. వృక్షాలు అంతరించడం వల్లనే సరైన వర్షాలు కురువడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. వరుణ దేవుడు కరుణించడంతో చాలాచోట్ల నాటిన మొక్కలు జీవం పోసుకున్నాయి. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇది నిరంతరాయంగా కొనసాగాలి. దీనికి పెద్దపీట వేయాలి. హరితహారాన్ని ఒక మహోత్తర ఉద్యమంగా ముందుకు తీసుకెళ్ళాలని కెసిఆర్ సన్నాహాలు చేసారు. మొక్కలు నాటించి ఈజీఎస్ కూలీల ద్వారా నాటిన మొక్కల చుట్టూ రక్షణ కంచెలు సైతం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసారు. గత హరితహారంలో పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరుపట్టేలా ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో వివిధ శాఖల ఆధ్వర్యంలో పండ్లు, పూలు, అటవీ, మిశ్రమ జాతి మొక్కలతో ఇతర మొక్కల పెంపకాన్ని చేపట్టింది. వన విభాగం కింద ఒకటి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నర్సరీలను నెలకొల్పి మొక్కల పెంపకం చేపట్టారు. ఈ నర్సరీల్లో పండ్ల విభాగంలో జామ, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, కర్జూరా, ఫ్లవరింగ్, సాధారణ మొక్కలు కానుగ, చింత, నీలగిరి, కుంకుడు, వెదురు, వంటి మొక్కలు పెంచారు. నర్సరీలో ఉన్న మొక్కలకు నీరుపట్టి బతికించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకుంటూ, ఆయా నర్సరీ బాధ్యులకు ఎప్పటి కప్పుడు సూచనలు ఇస్తూ, వాటిని సందర్శిస్తూ, మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాగానే జూలైలో కార్యక్రమం ప్రారంభం అయ్యేది. కానీ అటవీశాఖ మంత్రిగా కొండా సురేఖ అడవుల రక్షణ పెంపకంపై ఎక్కడా శ్రద్ధ పెట్టడం లేదు. నిరంతరాయంగా మొక్కలు పెంచే విధంగా కార్యాచారణ చేయడం లేదు. దీంతో మొక్కల పెంపకం అటకెక్కింది.

# కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

## దళారులను నమ్మి మోసపోవద్దు

**నిజామాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని మార్కెటింగ్ అధికారులు సూచించారు. తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు.ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వరి ధాన్యాన్ని పెద్ద ఎత్తున ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు చేరుస్తున్నారు. రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. రైతుల అకౌంట్లలో నాలుగైదు రోజుల్లో నగదు చేరేలా చర్యలు చేపడుతున్నారు.

# రైతులకు గుదిబండగా అప్పులు

## తీర్చలేక నానాయాతన పడుతున్న అన్నదాత

**జగిత్యాల,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

వ్యవసాయం కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ప్రధానంగా పంటపెట్టుబడుల కోసం నేటికీ వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుని అవస్థలు పడుతున్నారు. తీసుకున్న అప్పులకు వడ్డీలు తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. దీంతో సమస్య తాత్కాలిక ఉపశమనం కలిగిస్తోంది తప్ప సమస్యను శాశ్వతంగా దూరం చేయడం లేదు. ఇదే సమయంలో అప్పుల ఊబినుంచి బయటపడడానికి ఆత్మహత్యలను వీరు ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆయా రైతుల కుటుంబాలు మరింతగా ఊబిలో చిక్కుకుని పోతున్నాయి. తెలంగాణలో పరిస్థితిని మార్చేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నారు. రైతులకు పెట్టబడతో పాటు రాయితీ విత్తనాలు,ఎరువులు అందుతున్నాయి. అలాగే బీమా సౌకర్యం రాబోతున్నది. ఇకపోతే 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అంతేగాకుండా బలవంతంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఇవన్నీ జాతీయస్థాయిలో జరగాలి. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తెలంగాణ తరహాలో చొరవ తీసుకోవాలి. అప్పుడే మార్పు కనిపిస్తుంది. రైతులకు భరోఎసా దక్కి వ్యవసాయం ముందుకు సాగుతుంది. తెలంగాణలో రైతుబంధు సాయం అందడంతో ఇప్పుడు వీరిలో కొంత భరోసా పెరగింది. రైతు ఏ కారణంతో చనిపోయినా ఆ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా బీమా పరిహారంలో రూ.5 లక్షలు అందజేస్తారు. గ్రామాల్లోని రైతు సమన్వయ సమితుల సభ్యులు అధికారులకు సహకారం అందిస్తున్నారు. గ్రామాల్లోని రైతులు అధికారులకు పట్టాదారు పాసుపుస్తకాల్లోని వివరాలు, ఆధార్‌కార్డు, నామినీ, ఇతర విషయాలను చెబుతున్నారు.

# ఉపాధి కూలీలకు రక్షణ

## పని క్షేత్రాల్లో మంచినీటి సౌకర్యం

**వరంగల్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

జిల్లాలో వేసవిలో తగు జాగ్రత్తలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పనిప్రదేశాల్లో రక్షణచర్యలు చేస్తున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగి పంటలు ముగియడంతో నెల రోజులుగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు. కూలీల సంఖ్యను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. జూన్ ముగిసే నాటికి కూలీలకు పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు.

# అడవిపందుల దాడితో పంటలకు నష్టం

**ఆదిలాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్కపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు పంటలను నష్టపోతున్నారు. దీంతో రైతులు పంటలకు విద్యుత్తీగలను అమర్చుకుంటుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

# సంక్షేమంలో మనమే నంబర్‌వన్

## దేశానికి ఆదర్శంగా పథకాలు :ఎమ్మెల్యే

**యాదాద్రి,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఆలేరు శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. దరణి స్థానంలో భూభారతి తీసుకుని రావడం విప్లవాత్మకమని అన్నారు. సన్నబియ్యం పంపిణీ తదితర కార్యక్రమాలు పేదలకు వరం లాంటివని అన్నారు. బిఆర్‌ఎస్, బీజేపీ నాయకులు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీల దుష్ప్రచారాలను ప్రజలు తిరస్కరించబోతున్నారని అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవాలని నాయకులకు సవాల్ విసిరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేసేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. గిరిజన గ్రామాలకు, తండాలకు సైతం బీటీ రోడ్లు నిర్మించామన్నారు.

# పెరుగుతున్న ఎండలతో అప్రమత్తం

**కొత్తగూడెం,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

జిల్లా అధికారులంతా వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై దృష్టి పెట్టాలని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరువయ్యిందని తెలిపారు. ప్రధానంగా కొత్తగూడెంలో ఎండలు ఎక్కువ కాబట్టి వడదెబ్బ మృతులను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్థక, వైద్య శాఖ అధికారులు ప్రజలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. వేసవిలో అధక ఉష్ణోగ్రతలను తట్టుకునేందుకు ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలనికోరారు. వేసవి ఉష్ణోగ్రతలపై అధికారులకు సూచనలను చేశారు. ప్రయాణం చేసేటప్పుడు గొడుగులు లేదా, తలకు వస్త్రాన్ని చుట్టుకొని వెళ్లాలని, ధరించే దుస్తులలో తెలుపురంగు దుస్తులను వాడాలన్నారు. వీలైనంత వరకు అందుబాటులో ఉన్న నిమ్మరసం, లేదా మజ్జిగను తీసుకోవాలన్నారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ప్రాథమిక అరోగ్య కేంద్రాలలో, వైద్య శిబిరాలలో తప్పక ఉంచాలని స్పష్టం చేశారు. పిల్లలు గర్భిణులు, వృద్ధులు వేసవిలో ఎక్కువగా తిరగకుండా చూడాలన్నారు. కార్‌పార్కింగ్‌లు చేసేటప్పుడు కారులో ఎవ్వరినీ ఉంచరాదని, చెట్ల నీడలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**సిద్దిపేట,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పెద్ద సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గింజనూ సర్కారే కొంటుందని స్పష్టం చేశారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం తీసుకురావాలని రైతులకు సూచించారు.

# ఇసుక అక్రమ రవాణాకు చెక్

**కరీంనగర్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై దొంగతనం కేసులు నమోదు చేస్తామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు. పట్టుబడిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేయొద్దనీ, అలా చేస్తే సంబంధిత భూ యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

**ఏలూరు,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

జిల్లాల్లో ఈ వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బంది అనే మాట లేకుండా చర్యలకు ఉపక్రమించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే ప్రత్యేక మోటర్లు ద్వారా నీటిని చెరువుల్లోకి మళ్లించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తహశీల్దార్లు ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రత్యేక చలివేంద్రాలు నెలకొల్పాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో సాధ్యమైనంత వరకు ప్రజలు సుదూర ప్రయాణాలను ఉదయం వేళల్లో, లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే చేయాలి తప్ప మండు వేసవిలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. జిల్లాలో రబీ పంట చేతికొచ్చిన దృష్ట్యా రైతులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు పూర్తి కండీష

# నోవాటెల్ హోటల్ లిఫ్ట్‌లో టెక్నికల్ సమస్య

## ఓవర్‌లోడ్‌తో కిందకు దిగిపోయిన లిఫ్ట్

## - లిఫ్ట్‌లో సీఎం తదితరులతో

## ఓవర్‌లోడ్ -ప్రమాదం తప్పడంతో

## ఊపిరి పీల్చుకున్న సిబ్బంది

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హోటల్‌లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్ ఓవర్‌లోడ్ కారణంగా సాంకేతకి సమస్య ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ- సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు.దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భం హోటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హోటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హోటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హోటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది.

# ఎసిబి వలలో అర్బన్ బయోగైవర్సిటీ అధికారి

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలంగాణ వీణ):**

ఎసిబికి మరో తిమింగలంచిక్కింది. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ- డిప్యూటీ- డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ ఏసీబీ వలకు చిక్కారు. రూ.70 వేలు లంచం తీసుకుంటూ పట్టు-బడ్డారు.





# క్రీడలు

# మొదటి మ్యాచ్‌లో ఆకట్టుకున్న షేక్ రషీద్

చెన్నై సూపర్ కింగ్స్ 20 ఏళ్ల షేక్ రషీద్ కు అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు వరుస ఓటములతో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతున్న చెన్నైకు తురుపుముక్కలా దొరికాడు రషీద్. నిలకడైన, విధ్వంసకర ఓపెనింగ్ లేక చెన్నై ఇబ్బందిపడుతూ వచ్చింది. రషీద్ రావడం, కెప్టెన్సీ మార్పుతో జట్టులో కూడా చాలా ఛేంజ్ వచ్చింది. ఇన్నాళ్లు ఫ్యాన్స్ ఏది మిస్ అయ్యారో అది ఇప్పుడు జట్టులో కనిపిస్తోంది. తొలి మ్యాచ్‌లో షేక్ రషీద్ దుమ్మురేపాడు. చెన్నై విజయానికి కావాల్సిన రాబట్టడంలో లక్ష్యం దిశగా వెళ్లడానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్రతో కలిసి చాలా కాలం తర్వాత చెన్నై జట్టు తరపున మంచి భాగస్వామ్యం నెలకొల్పాడు. డిఫెన్సివ్ మోడ్‌లో ఆడుతున్న జట్టులో ఎదురు దాడితో ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాడు. ఇప్పటి వరకు రకరక ప్రయోగాలు చేసిన చెన్నై జట్టు ఇప్పుడు అసలైన ఆటగాడికి అవకాశం ఇచ్చిందని ఫ్యాన్స్ అంటున్నారు. మొదటి మ్యాచ్‌లో ఓపెనింగ్ దిగిన షేక్ రషీద్... 19 బంతులు ఆడి 27 పరుగులు చేశారు. అతని స్ట్రైక్ రేట్ 142. ఇందులో ఆరు ఫోర్లు కొట్టాడు. చూడచక్కని ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి నికోలస్ పూరన్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఫీల్డింగ్‌లో ఉన్నప్పుడు ఓ క్యాచ్ కూడా పట్టాడు. మంచి ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. షేక్ రషీద్ జీవిత కథ చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ యువ క్రికెటర్ పేదరికం, ఆర్థిక సమస్యలను ఎదుర్కొని %ఖూా% లోకి అడుగుపెట్టాడు. 24 సెప్టెంబర్ 2004న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జన్మించాడు. తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌ను హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రారంభించాడు. మొదటి సారిగా 2022 అండర్-19 ప్రపంచకప్‌నకు ఎంపికయ్యాడు. దీంతో తొలిసారి క్రీడా ప్రపంచానికి షేక్ రషీద్ పరిచయమయ్యాడు. రావడంతోనే జట్టు వైస్-కెప్టెన్‌గా ఎంపికవ్వడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. %జూఎ×ఙ% కారణంగా రషీద్ టోర్నమెంట్‌లోని అన్ని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఆడినకొన్ని మ్యాచ్‌లలో మాత్రం బౌలర్ల భరతంపట్టి వారికి చుక్కలు చూపించాడు. రషీద్ ప్రపంచ కప్‌లో నాలుగు మ్యాచ్‌ల్లో సగటున 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. అందులో 2 హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కూడా ఉన్నాయి. షేక్ రషీద్ విజయంలో తండ్రి షేక్ బాలీషా ప్రధాన పాత్ర పోషించాడు. శిక్షణా కేంద్రం చాలా దూరంలో ఉన్నప్పటికీ రోజూ తీసుకెళ్లి తీసుకురావడం ఇష్టంగా చేశారు. చిన్న వయసులోనే క్రికెట్‌లో రాణిస్తున్న రషీద్‌ను చూసి తండ్రి తన కష్టాన్ని మర్చిపోయారు. రషీద్ క్రికెట్ కెరీర్‌లో రాణిస్తున్నటైంలో తండ్రి రెండుసార్లు తన ఉద్యోగాన్ని కోల్పోవలసి వచ్చింది. షేక్ రషీద్ 2023 %ఖూా% వేలంలో మొదటిసారి కనిపించాడు. %జూఖ% అతన్ని రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. కాని మ్యాచ్‌లు మాత్రం ఆడలేదు. 2025 మెగా వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని మరోసారి కొనుగోలు చేసింది. ఇప్పటివరకు రషీద్ 19 మ్యాచ్‌ల ఫస్ట్-క్లాస్ కెరీర్‌లో 1,204 పరుగులు సాధించగా, తన %ఒ%20 కెరీర్‌లో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో సహా 352 పరుగులు చేశాడు.





# రిషభ్ పంత్‌పై సర్వత్రా విమర్శలు

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో రిషభ్ పంత్ చెత్త కెప్టెన్సీ లక్నో కొంపముంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బౌలింగ్ మార్పుల విషయంలో పంత్ ఘోర తప్పిదం చేశాడు. అద్భుతంగా బౌలింగ్ చేసిన రవి బిష్ణోయ్‌ను సరిగ్గా వాడుకోలేకపోయాడు. చివరి నాలుగు ఓవర్లలో చెన్నై సూపర్ కింగ్స్ విజయానికి 44 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో ఉన్న శివమ్ దూబే జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించాడు. దాంతో లక్నో విజయం ఖాయమనుకున్నారు. కానీ 17వ ఓవర్‌లో రవి బిష్ణోయ్‌తో కాకుండా శార్దూల్ ఠాకూర్‌తో వేయించి రిషభ్ పంత్ మూల్యం చెల్లించుకున్నాడు. ఈ ఓవర్‌లో ధోనీ వరుసగా రెండు బౌండరీలు బాది మూమెంటమ్‌ను తమవైపు తిప్పుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందే డ్యూ కారణంగా రెండో బాల్ తీసుకొచ్చారు. ఆ సమయంలో స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి ఉంటే లక్నోకు ఫలితం దక్కేది. ఆ సమయంలో కామెంటేటర్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముంబై-ఢిల్లీ మ్యాచ్‌లో సెకండ్ బాల్ రాగానే కర్ణ్ శర్మతో బౌలింగ్ చేయించాలని రోహిత్ శర్మ సూచించాడు. బంతిని అందుకున్న కర్ణ్ శర్మ వికెట్ తీసి ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. కానీ పంత్ మాత్రం శివమ్ దూబే.. స్పిన్నర్లపై అటాక్ చేస్తాడని భావించి పేసర్లకు బంతి ఇచ్చి మూల్యం చెల్లించుకున్నాడు. అప్పటి వరకు దూబే తీవ్రంగా తడబడ్డాడు. ఆ ఓవర్‌ను రవి బిష్ణోయ్‌తో వేసి ఉంటే కచ్చితంగా వికెట్ లభించేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో ధోనీ.. స్పిన్నర్ అయిన సునీల్ నరైన్ బౌలింగ్‌లో ఔటయ్యాడని గుర్తు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ధోనీ పేస్ బౌలింగ్‌ను ఆడినట్లు స్పిన్ ఆడలేకపోతున్నాడని కామెంట్ చేస్తున్నారు.



# 11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ

2025 ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్?లో చెన్నై నెగ్గింది. లఖ్?నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్?ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్?లో 7వ స్థానంలో బ్యాటింగ్?కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్?తో వింటేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్? నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్?పై మ్యాచ్?లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్?లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో దిల్లీ క్యాపిటల్స్?తో మ్యాచ్?లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

# భారత్- బంగ్లాదేశ్ మధ్య వన్డే సిరీస్

## షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

టీమ్ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్?లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్?లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఈ టూర్?లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్?తో టీమ్ఇండియా వన్డే, టీ20 సిరీస్?ల్లో ఆడనుంది. కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్?ల టీ20 సిరీస్?లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్?లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్? పయనమవ్వనుంది. జూన్?లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్ఇండియా బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్?, నవంబర్, డిసెంబర్?లో టీమ్ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్?లో తలపడనుంది.భారత్- బంగ్లాదేశ్ వన్డే షెడ్యూల్ తొలి వన్డే - ఆగస్టు 17 (మీర్పూర్)రెండో వన్డే - ఆగస్టు 20 (మీర్పూర్)మూడో వన్డే - ఆగస్టు 23 (చిట్టగాంగ్)భారత్- బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్‌తొలి టీ20 మ్యాచ్ - ఆగస్టు 26 (చిట్టగాంగ్)రెండో టీ20 మ్యాచ్ - 29 ఆగస్టు (మీర్పూర్)మూడో టీ20 మ్యాచ్ - ఆగస్టు 31 (మీర్పూర్)భారత్- ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్‌తొలి టెస్టు- జూన్ 20 నుంచి 24 వరకురెండో టెస్టు- జులై 02 నుంచి -06 వరకుమూడో టెస్టు- జులై 10 నుంచి- 14 వరకునాలుగో టెస్టు- జులై 23 నుంచి- 27 వరకుఐదో టెస్టు- జులై 31 నుంచి- ఆగస్టు 04 వరకు

# చెన్నై, సన్ రైజర్స్ జట్లలో మార్పులు

చెన్నై సూపర్ కింగ్స్ రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో ముంబైకి చెందిన ఆయుష్ మాత్రేను జట్టులోకి తీసుకుంది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ సందర్భంగా కుడి మోచేయికి గాయం అయింది. ఆ తర్వాత రెండు మ్యాచ్ లు ఆడిన రుతురాజ్.. చిన్నపాటి ఫ్రాక్చర్ మోచేయిలో ఉందని తేలడంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ నుంచి ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్ లో ఘోర పరాజయం పాలైన చెన్నై.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుత విజయం సాధించింది. దీంతో వరుసగా ఐదు మ్యాచ్ ల్లో ఎదురైన పరజాయాల పరంపరకు అడ్డుకట్ట వేసింది. మాత్రేను రూ.30 లక్షలకు సీఎస్కే కొనుగోలు చేసింది. దేశవాళీల్లో 9 ఫస్ట్ క్లాస్ గేమ్ లు , 7 లిస్ట్ ఏ గేమ్ లను ముంబై ఆడాడు. ఓవరాల్ గా 962 పరుగులు సాధించాడు. రోహిత్ శర్మకు బిగ్ ఫ్యాన్ అయిన మాత్రే.. ఇక నుంచి ధోనీ కెప్టెన్సీ లో ఆడనున్నాడు. చెన్నై తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ఈనెల 20న ముంబైలో ఆడుతుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా తన జట్టులో ఒక మార్పు చేసింది. గాయం కారణంగా ఆడమ్ జంపా ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో కేవలం రెండు మ్యాచ్ లు ఆడి, అంతంతమాత్రంగానే రాణించాడు. జీషాన్ అన్సారీ స్పిన్నర్ గా రాణించడంతో జంపా దాదాపుగా పెవిలియన్ కే పరిమితమయ్యాడు. అతని స్థానంలో స్మరణ్ రవిచంద్రన్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకుంది. తనను రూ.30 లక్షలతో ఒప్పందం చేసుకుంది. ఈ సీజన్ మొత్తానికి తను సన్ తో ఆడనున్నాడు. కర్ణాటకకు చెందిన స్మరణ్ రవిచంద్రన్.. దేశవాళీల్లో 7 ఫస్ట్ క్లాస్ గేమ్ లు, 10 లిస్ట్ ఏ మ్యాచ్ లు ఆడి 1100కు పైగా పరుగులు సాధించాడు. ఓవరాల్ గా స్పిన్నర్ స్థానంలో బ్యాటర్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకున్నట్లయింది.





# పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో విరాట్ కోహ్లి క్రేజ్

భారత దిగ్గట బ్యాటర్ విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. భారత్ గురించి తరచుగా చెడుగా మాట్లాడే పాకిస్తాన్ లాంటి దేశంలో కూడా విరాట్ కోహ్లీకి అభిమానులు ఉన్నారు. ఇండియాలో జరుగుతున్న ఐపీఎల్ 2025 లాగానే.. పాకిస్తాన్ సూపర్ లీగ్2025 పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రస్తుతం జరుగుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా సోమవారం రావల్పిండి క్రికెట్ స్టేడియంలో ఇస్లామాబాద్ యునైటెడ్, పెషావర్ జల్మి జట్ల మధ్య ఒక మ్యాచ్ జరిగింది. అక్కడ విరాట్ కోహ్లీ క్రేజ్ కనిపించింది. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అభిమాని కూడా కనిపించాడు. ఆ అభిమాని ధరించిన జెర్సీపై విరాట్ కోహ్లీ ఐకానిక్ నంబర్ 18 అని రాసి ఉంది. ఈ అభిమాని ఫోటో వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ మ్యాచ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టు పెషావర్‌ను 102 పరుగుల తేడాతో ఓడించింది.

ఈ సీజన్‌లో పాకిస్థాన్ సూపర్ లీగ్ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అభిమాని కనిపించడం ఇదే మొదటిసారి కాదు. శనివారం ముల్తాన్ సుల్తాన్స్, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు కరాచీలోని నేషనల్ స్టేడియం వెలుపల ఉన్న ఒక అభిమాని ఫోటో వైరల్ అయింది. అందులో ఆ వ్యక్తి విరాట్ కోహ్లీ పేరు, జెర్సీ నంబర్ 18 ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జెర్సీని ధరించి కనిపించాడు. విరాట్ కోహ్లీ గురించి చెప్పాలంటే.. ప్రస్తుతం ఐపీఎల్ 2025లో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీ ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. ప్రతిసారీ లాగే ఈ సీజన్ లో కూడా విరాట్ కోహ్లీ బ్యాట్ నిప్పులు చెరుగుతోంది. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 6 మ్యాచ్ ల్లో 62 సగటుతో, 143 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 248 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి.

# అక్షర్ పటేల్ పై రూ.12 లక్షల జరిమానా

ముంబై ఇండియన్స్ చేతిలో ఆదివారం జరిగిన మ్యాచ్ లో ఓడిపోయి నిరాశలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ అక్షర్ పటేల్ పై రూ.12 లక్షల జరిమానాను బీసీసీఐ విధించింది. మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ మెయింటేన్ చేసినందుకుగాను, అతడిపై కొరడా ఝుళిపించింది. ఈ సీజన్ లో ఢిల్లికిది తొలి తప్పే కాబట్టి, జరిమానాను విధిస్తున్నట్లు పేర్కొంది. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని ఆర్టికల్ 2.22ను అతిక్రమించినందుకుగాను ఢిల్లీ కెప్టెన్ కు ఈ శిక్ష పడింది. ఇక నాలుగు వరుస విజయాలతో జోరుమీదున్న ఢిల్లీకి ఒరిజినల్ సొంతగడ్డ అయిన ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో బ్రేక్ పడింది. ఈమ్యాచ్ లో 12 పరుగుల తేడాతో ముంబై చేతిలో ఓడిపోయింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ స్టన్నింగ్ ఫిఫ్టీ (59) తో సత్తా చాటాడు. విప్రజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో ఢిల్లీ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌట్ అయింది. కరుణ్ నాయర్ మెరుపు ఫిఫ్టీ (89) తో ఇంపాక్ట్ చూపించినా, జట్టును గెలిపించ లేక పోయాడు.. బౌలర్లలో కర్ణ్ శర్మకు 3 వికెట్లు దక్కాయి. మ్యాచ్ లో ఢిల్లీ ఛేదనలో 11 వ ఓవర్ తర్వాత బంతిని మార్చడంతో ముంబై లక్ మారింది. అప్పటివరకు ఓపికగా ఆడుతున్న కరుణ్ తోపాటు, అక్షర్, ట్రిస్టన్ స్టబ్స్, కేఎల్ రాహుల్ త్వరగా ఔటయ్యారు. దీంతో ఈ సీజన్ లో తొలి ఓటమిని ఢిల్లీ మూటగట్టుకుంది. నిజానికి ప్రత్యామ్నాయ సొంతగడ్డ అయిన విశాఖ పట్నంలో ఆడిన రెండు మ్యాచ్ లు గెలిచిన ఢిల్లీ.. అరుణ్ జైట్లీ స్టేడియంలో మాత్రం ఓడిపోయింది. ఇక ఈ మ్యాచ్ లో ఇంపాక్ట ప్లేయర్ గా బరిలోకి దిగిన కర్ణ్ శర్మ మూడు వికెట్లతో తన ప్రభావాన్ని చూపించాడు. మూడేళ్ల కిందట ఒక్కచాన్స్ అని అడిగి, తన టైం కోసం ఎదురు చూసిన కరుణ్.. ఈ మ్యాచ్ లో అవకాశం దక్కగానే రెండు చేతులతో ఒడిసి పట్టుకున్నాడు. ఫాఫ్ డుప్లెసిస్ స్థానంలో తుదిజట్టులో స్థానం దక్కించుకున్న కరుణ్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 40 బంతుల్లోనే 89 పరుగులు చేశాడు. 12 ఫోర్లు, 5 సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపించాడు. ఈ ఇన్నింగ్స్ తో ఢిల్లీ జట్టులో తను రెగ్యులర్ సభ్యుడు అయిపోతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ బాదిన ఏకైక భారతీయుడు కరుణ్ కావడం విశేషం. అయితే ఆ తర్వాత తనకు అవకాశాలు రాకపోవడంతో, దేశవాళీల్లో టన్నుల కొద్ది పరుగులు సాధించి, తాజాగా ఐపీఎల్ గడప మరోసారి తొక్కాడు.



## విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా

# రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర  బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆష్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో –టె–ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర –టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.




## కథను నమ్మితే...ఇక రంగంలోకి దిగిపోతా

### - నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ



విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్, 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా.  నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు– మరో రెండు తమిళ ప్రాజెక్టులు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.


## అమిర్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి

కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమిర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు.దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు–గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్–లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా వంశీ పైడిపల్లితో పాన్ ఇండియా ట్రావెల్ చేస్తున్న దిల్ రాజు నే ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు.



## కథ కోసం నానా తంటాలు పడతా – నాగ్ అశ్విన్

'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని  ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్టులకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా –ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.



## కొత్త చిత్రాలతో సందడి

### న్యూ ఇయర్ సందర్భంగా పలు ప్రాజెక్టులు

ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్టు– కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషును తారలంతా ఘనంగా  సెలబ్రేట్ చేసారు. ఈ సందర్భంగా కోలీవుడ్, మాలీవుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్  తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ రాబోతుంది.మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది. 2023లో మలయాళంలో వచ్చిన గరుడన్ ఫేం అరుణ్ వర్మ ఈ చిత్రానికి దర్శకుడు. ఫహాద్ ఫజిల్, కళ్యాణీ ప్రియదర్శన్ జంటగా నటిస్తోన్న మూవీ ఒదుం కుతిరా చదూం కుతిరా ఫస్ట్ లుక్ పోస్టర్ విషు సందర్భంగా రిలీజ్ చేశారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో క్రేజీ వెడ్డింగ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ అల్తాఫ్ సలీమ్. అలాగే తెలుగులో ఈగ తరహాలో మలయాళంలో ÷–లఫైతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. లవ్లీ అనే –టైటిల్‌తో తెరకెక్కుతోన్న మూవీ నయా అప్డేట్ వచ్చింది. ఈ సినిమాను గతంలో ఏప్రిల్ 4న విడుదల చేయాలనుకోగా ఇప్పుడు మే 4కు పోస్ట్ పోన్ అయిందని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు. మొత్తానికి పండగ కానుకాగా సినిమాల విశేషాలను ప్రేక్షకులతో షేర్ చేసుకున్నారు మేకర్స్.



## గుడ్ బ్యాడ్ అగ్లీలో ఇళయరాజా పాటలు రీమిక్స్

### మైత్రీ మూవీ మేకర్స్‌కు రాజా నోటీసులు

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ÷ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది.అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబందించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ–సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు నోటీ–సులు పంపారు ఇళయరాజా. అదే విధంగా గుడ్ బ్యాడ్ అగ్లీలోని మూడు పాటలను వెంటనే నిలిపివేయాలని మరియు 7 రోజుల్లోగా చిత్ర బృందం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇళయరాజా డిమాండ్ చేసారు. మరి ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ ఈ నోటిసులపై ఎలా స్పందిస్తారో చూడాలి.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written